**ప్రజ్ఞానంద**

భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద సూపర్‌బెట్ క్లాసిక్ టోర్నీలో విజేతగా నిలిచాడు. గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా మే 17న నిర్వహించిన టోర్నీలో ప్రజ్ఞానంద తొలిసారి టైటిల్ దక్కించుకున్నాడు. ప్రజ్ఞానంద 5.5 పాయింట్లతో సమంగా నిలవడంతో టైబ్రేక్ నిర్వహించారు. దీనిలో ప్రజ్ఞానంద ఫిరౌజాతో గేమ్‌ను డ్రా చేసుకోగా, వాచిర్ లాగ్రేవ్‌తో ఫిరౌజా డ్రా చేసుకున్నాడు. ఆఖరి గేమ్‌లో ప్రజ్ఞానంద వాచిర్‌ను ఓడించి విజేతగా నిలిచాడు.

# ‘దస్తూర్-ఉల్-అమల్’ అనే చట్టాన్ని ఎందుకు తీసుకొచ్చారు?




**జూన్ 11 తరువాయి..**

**16. కింది వాటిలో సరైనది?**

ఎ. అడవి హక్కుల చట్టం- 2004 ఆదివాసులకు అడవిపై సర్వాధికారాలు కల్పించింది

బి. 1996లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన పెసా చట్టం ప్రతి ఆదివాసీ గూడారాన్ని గ్రామసభగా పరిగణించి మా ఊళ్లో-మా రాజ్యం పాలనా హక్కును ఆదివాసీకు ఇచ్చింది

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**సమాధానం: (2)**

**వివరణ:** 1996లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన పెసా చట్టం ప్రతి ఆదివాసీ గూడారాన్ని గ్రామసభగా పరిగణించి మా ఊళ్లో-మా రాజ్యం పాలనా హక్కును ఆదివాసులకు ఇచ్చింది. అడవి హక్కుల చట్టం-2006 ఆదివాసులకు అడవిపై సర్వాధికారాలు కల్పించింది. కానీ వీటి అమలు మాత్రం కాగితాలకే పరిమితమైంది.

**17. హైమన్ డార్ఫ్ సూచనతో నిజాం ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏవి?**

ఎ. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిజాం రెవెన్యూ మంత్రి సర్ విల్ఫ్రెడ్ గ్రిగ్సన్ 1940లో ‘దస్తూర్-ఉల్-అమల్’ అనే చట్టాన్ని తీసుకువచ్చారు

బి. 1943లో గోండు భాషలోనే గిరిజనులకు విద్యాబోధన ప్రారంభమైంది

సి. ఆదివాసుల సమస్యలను పరిష్కరించేందుకు నిజాం ప్రభుత్వం 1946లో సోషల్ సర్వీస్ డిపార్ట్‌మెంట్‌ను నెలకొల్పింది

1) ఎ, బి 2) బి, సి
3) సి 4) ఎ, బి, సి

**సమాధానం: (4)**

**వివరణ:** హైమన్ డార్ఫ్ సూచనతో నిజాం ప్రభుత్వం కింది చర్యలు తీసుకుంది. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిజాం రెవెన్యూ మంత్రి ‘సర్ విల్ఫ్రెడ్ గ్రిగ్సన్’ 1940లో ‘దస్తూర్-ఉల్-అమల్’ అనే చట్టాన్ని తీసుకువచ్చారు.

- 1943లో గోండు భాషలోనే గిరిజనులకు విద్యాబోధన ప్రారంభమైంది.
- ఆదివాసుల సమస్యలను పరిష్కరించేందుకు నిజాం ప్రభుత్వం 1946లో సోషల్ సర్వీస్ డిపార్ట్‌మెంట్ నెలకొల్పింది.

**18. కింది వాటిలో సరైనది?**

ఎ. ఆదివాసీ ప్రాంతాల క్రమబద్ధీకరణ చట్టం- 1949 ప్రకారం గోండ్, భిల్, చెంచు, కొండరెడ్డి, నాయక్‌పోడ్, కోలాం, ప్రధాన్ మొదలైన తెగలను షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించారు

బి. హైమన్ డార్ఫ్ భూ పరాయీకరణ సమస్యను ‘ట్రైబల్ ఆఫ్ ఇండియా: ది స్ట్రగుల్ ఫర్ సర్వైవల్ (1982)’ అనే పుస్తకంలో వివరించాడు

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**సమాధానం: (3)**

**వివరణ:** ఆదివాసీ ప్రాంతాల క్రమబద్ధీకరణ చట్టం- 1949

- ఈ చట్టం ప్రకారం గోండ్, అండ్, భిల్, చెంచు, కొండరెడ్డి, నాయక్‌పోడ్, కోలాం, ప్రధాన్‌లు మొదలైన తెగలను షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించారు.
- ఈ చట్టం గిరిజన భూములను గిరిజనేతరుల పరాయీకరణ నుంచి రక్షణ కల్పించడానికి ఉద్దేశించడంతో పాటు నోటిఫైడ్ ట్రైబల్ ఏరియాల్లో భూమి తగాదాల్లో సాధారణ రెవెన్యూ అధికారులు చట్టంలో జోక్యం చేసుకోకుండా నిరోధించగలిగింది. దక్కన్ ప్రాంత ఆదివాసులపై ప్రత్యేకించి గోండులు, చెంచులపై పరిశోధన చేసిన హైమన్ డార్ఫ్ భూపరాయీకరణ సమస్యను ‘ట్రైబ్స్ ఆఫ్ ఇండియా: ది స్ట్రగుల్ ఫర్ సర్వైవల్ (1982)’ అనే పుస్తకంలో వివరించారు.

**19. కోనేరు రంగారావు కమిటీలోని సభ్యులు కాని వారు ఎవరు?**

1) రెడ్యా నాయక్ (సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి)
2) పీ నాగిరెడ్డి (గిరిజన సంక్షేమ శాఖ మంత్రి)
3) కే రాజు (ఏఐఎస్, రూరల్ డెవలప్‌మెంట్)
4) రామ తారక రావు (ఐఏఎస్, భూపరిపాలన కన్వీనర్)

**సమాధానం: (4)**

**వివరణ:** 2004, డిసెంబర్ 23న జీవో నంబర్ 1091 ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం భూ సమస్యల పరిష్కార మార్గాలను సూచించడానికి మున్సిపల్ శాఖా మంత్రి కోనేరు రంగారావు అధ్యక్షతన కమిటీని నియమించింది.

**కోనేరు రంగారావు కమిటీ (2004-06)లోని సభ్యులు**

1) రెడ్యా నాయక్ (సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి)
2) పీ నాగిరెడ్డి (గిరిజన సంక్షేమ శాఖ)
3) కే రాజు (ఐఏఎస్, రూరల్ డెవలప్‌మెంట్)
4) ఏ పురుషోత్తమ రావు (ఐఏఎస్, భూపరిపాలన కన్వీనర్)
5) టీ గోపాలరావు (ఐఏఎస్, రిటైర్డ్)
6) టీ పురుషోత్తమ రావు
7) పొత్తూరు వెంకటేశ్వర రావు

**20. 2004, డిసెంబర్ 23న జీవో నం. 1091 ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం భూ సమస్యల పరిష్కార మార్గాలను సూచించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఏది?**

1) కోనేరు రంగారావు కమిటీ
2) టీ గోపాలరావు (ఐఏఎస్, రిటైర్డ్)
3) టీ పురుషోత్తమ రావు
4) పొత్తూరు వెంకటేశ్వరరావు

**సమాధానం: (1)**

**21. హైమన్ డార్ఫ్ ఆదివాసీలపై రాసిన పుస్తకాలు?**

ఎ. గిరిజన హైదరాబాద్
బి. దక్కన్ తెలుగు
సి. భారతదేశంలోని తెగలు: మనుగడ కోసం పోరాటం
డి. ఆదిలాబాద్ రాజ్ గోండులు

1) ఎ, బి 2) బి, డి
3) సి 4) ఎ, బి, సి, డి

**సమాధానం: (4)**

**వివరణ:** హైమన్ డార్ఫ్ ఆదివాసీలపై రాసిన పుస్తకాలు

1) ట్రైబల్ హైదరాబాద్
2) ట్రైబ్స్ ఆఫ్ ది దక్కన్
3) ట్రైబ్స్ ఆఫ్ ఇండియా: ది స్ట్రగుల్ ఫర్ సర్వైవల్
4) ది రాజ్ గోండ్స్ ఆఫ్ ఆదిలాబాద్
5) ది చెంచూస్: జంగిల్ ఫోక్ ఆఫ్ దక్కన్ 1

**22. కింది వాటిలో సరైనది?**

ఎ. వెయ్యి ఊడల మర్రి అని నిర్మల్ ప్రాంత ప్రజలు పిలుస్తుంటారు

బి. రామ్‌జీ గోండు సాగించిన మహత్తరమైన గోండు తిరుగుబాటు విజయానికి గుర్తుగా ‘నిర్మల్ కోట’లో అతని స్మారక చిహ్నాన్ని ప్రస్తుతం చూడవచ్చు

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**సమాధానం: (3)**

**వివరణ:** నిర్మల్ ప్రాంతంలోని ‘వెయ్యి ఊడల మర్రి’ చెట్టును రామ్‌జీ గోండు-హాజీరోహిల్లా, వారి అనుచరుల స్మృతి చిహ్నంగా నేటికీ అక్కడి ప్రజలు గౌరవ సూచకంగా పూజిస్తారు. ఒక నిర్దిష్టమైన ఆధారం ప్రకారం రామగోండును ఉరితీసింది 1857, ఏప్రిల్ 9. ఇదే నిజమైతే 1857 నాటి సిపాయి తిరుగుబాటులో ఒక తొలి ఘట్టాన్ని నిర్వహించినది రామ్‌జీ గోండు అని చెప్పాలి. కానీ సిపాయి తిరుగుబాటు రెండో ఘట్టంలో రామ్‌జీ గోండు మరణానంతరం అతని అనుచరులు 1860 వరకు తమ తిరుగుబాటును విజయవంతంగా నిర్వహించి ఉంటారని కొంతమంది చరిత్రకారుల అభిప్రాయం.

**23. కింది వాటిలో సరైనది?**

ఎ. నక్సల్బరీ అనే గ్రామ జనాభాలో అత్యధికులు సంతాల్ గిరిజనులు, గిరిజన రైతాంగాన్ని స్థానిక భూస్వాములు (జోతేదార్లు) అధియార్ పద్ధతి కింద దోపిడీ, పీడనలకు గురి చేసేవారు

బి. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా సిలిగురి ప్రాంతంలోని నక్సల్బరీ గ్రామంలో ఆనాటి సీపీఐ (ఎం) పార్టీ నాయకుడైన చారుమజుందార్ మార్గదర్శకత్వం లో, కానుసన్యాల్ నాయకత్వంలో రైతాంగ తిరుగుబాటు చేశారు

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**సమాధానం: (3)**

**వివరణ:** నక్సల్బరీ పోరాటం నేపథ్యం దేశంలో నక్సలైట్ ఉద్యమం ప్రారంభం కావడానికి చాలా కారణాలున్నాయి. స్థానిక, జాతీయ, అంతర్జాతీయ అంశాల కారణంగా నక్సలైట్ అనే పదం 1967 నుంచి వాడుకలోకి వచ్చింది. 1967లో నక్సల్బరీ అనే గ్రామ జనాభాలో అత్యధికులు సంతాల్ గిరిజనులు, గిరిజన రైతాంగాన్ని స్థానిక భూస్వాములు (జోతేదార్లు) అధియార్ పద్ధతి కింద దోపిడీ, పీడనలకు గురిచేసేవారు. దాదాపు తెభాగా పోరాటం నాటి నుంచి రైతాంగ చైతన్యం ఏదో ఒక స్థాయిలో ఉంటూ వచ్చిన ఈ గ్రామం 1967, మార్చి 3న ఒక విశిష్ఠమైన చర్యకు సాక్షిగా నిలిచింది. ఆ రోజున నక్సల్బరీలోని ఒక జోతేదార్ పంట పొలాన్ని రైతులు ఆక్రమించుకొని, చుట్టూ ఎర్ర జెండాలు పాతి పంటను స్వాధీనం చేసుకున్నారు.

**24. తెలంగాణలో పీవీటీజీ గా గుర్తింపు పొందిన గిరిజన తెగలు?**

ఎ. చెంచులు బి. తోటీ సి. కోలాం
డి. బంజారా ఇ. కొండరెడ్లు

1) ఎ, బి, ఇ 2) బి, సి, డి, ఇ
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, సి, ఇ

**సమాధానం: (4)**

**వివరణ:** పర్టిక్యులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్ (పీవీటీజీ)

- కొండ ప్రాంతాల్లో నివసిస్తూ ప్రభుత్వ సదుపాయాలు పొందలేక, పల్లపు ప్రాంతాల వ్యవసాయ ఆర్థిక పరిస్థితులకు దూరంగా ఉండి తీవ్రమైన వెనుకబాటుకు గురైన గిరిజన తెగలను పీవీటీజీ అని పేర్కొంటారు.
- తెలంగాణలో పీవీటీజీగా గుర్తించిన గిరిజన తెగలు: చెంచు, తోటీ, కోలాం, కొండరెడ్లు
- తెలంగాణలో షెడ్యూల్డ్ ప్రాంతాలు గల జిల్లాలు (మాతృ జిల్లాలు): ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్

**25. 1970లో సవరించిన ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ చట్టం 1959ని సాధారణంగా ఏమని పిలుస్తారు?**

1) 1/59 రెగ్యులేషన్ 2) 1/70 యాక్ట్
3) భూమి రక్షణ చట్టం
4) భూస్వామ్య నియంత్రణ చట్టం

**సమాధానం: (2)**

**వివరణ:** షెడ్యూల్డ్ ప్రాంతాల భూ బదిలీ నిబంధన 1959

- ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత గిరిజనుల ప్రయోజనాలు కాపాడటానికి 1959లో ఈ చట్టాన్ని చేశారు. ఈ చట్టాన్ని 1963 నుంచి తెలంగాణ ప్రాంతానికి విస్తరించారు.
- 1 ఆఫ్ 70 చట్టం (1/70): రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌లోని ఆంధ్రప్రదేశ్ భూమి బదలాయింపు రెగ్యులేషన్ యాక్ట్ 1959ను 1970లో మార్పు చేసి 1/70గా పిలుస్తున్నారు. 1/70 చట్టం గిరిజనులకు సంబంధించిన భూమి బదలాయింపుల గురించి తెలుపుతుంది.
- 1 ఆఫ్ 70 చట్టంలో మూడు ముఖ్యమైన విషయాలున్నాయి. అవి..

1) గిరిజన భూములు, స్థిరాస్తులు గిరిజనేతరులకు ఏ విధంగా కూడా బదలాయించడాన్ని పూర్తిగా నిషేధించింది.
2) గిరిజనేతరుల మధ్య భూమి, స్థిరాస్తుల బదలాయింపును నిషేధించింది. అంటే గిరిజనేతరులు తమ పట్టాభూములు గిరిజనేతరులకు అమ్మితే చెల్లవు. వారు అమ్మదలుచుకుంటే గిరిజనులకే అమ్మాలి.
3) షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరులు తమ స్వాధీనంలో ఉన్న భూములు చట్టబద్ధంగా తమవే అని రుజువు చేసుకోవాల్సిన బాధ్యత గిరిజనేతరులపై ఉంది. లేని పక్షంలో ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకొని గిరిజనులకు పంచుతుంది.

**26. కింది వాటిలో సరైనవి?**

ఎ. రైతు కూలీ సంఘం రెండో మహాసభ వరంగల్‌లో నిర్వహించారు

బి. మహాసభ ప్రధాన ద్వారానికి ‘శ్రీకాకుళ కమ్యూన్’ అని పోరాట సంప్రదాయానికి చిహ్నంగా పెట్టారు

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**సమాధానం: (2)**

**వివరణ:** రెండో మహాసభ

- రైతు కూలీ సంఘం రెండో మహాసభ 1983, మే 22, 23 తేదీల్లో కరీంనగర్‌లో నిర్వహించారు. ఈ మహాసభ ప్రధాన ద్వారానికి ‘శ్రీకాకుళ కమ్యూన్’ అని పోరాట సంప్రదాయానికి చిహ్నంగా పెట్టారు.
- ఈ సభలో అమరవీరుల కుటుంబాల పరిచయ కార్యక్రమం నిర్వహించారు.
- మహాసభ వివిధ జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై తీర్మానాలను ఆమోదించింది.
- సభ తరువాత 30 వేల మందితో నిర్వహించిన ఊరేగింపు కరీంనగర్ చరిత్రలోనే అతి పెద్దదిగా నిలిచింది.

**27. ఇంద్రవెల్లి గిరిజన రైతు కూలీల పోరాటం అనంతరం ఆ ప్రాంతానికి వెళ్లి వివరాలు సేకరించిన ఇండియా టుడే పత్రికా విలేకరి ఎవరు?**

1) శ్యామ్ బెనెగల్ 2) అమర్‌నాథ్ మీనన్
3) అరుణ్ శౌరీ 4) శేఖర్ గుప్తా

**సమాధానం: (2)**

**వివరణ:** ఇంద్రవెల్లి సంఘటన (ఆదిలాబాద్)

- ఆనాటి ఆదివాసీ రైతు కూలీ సంఘం ఆదిలాబాద్ జిల్లాలోని రైతు కూలీలైన గోండు, పర్ధాన్, కోలాంలను కూడగట్టి 1981, ఏప్రిల్ 20న భారీ బహిరంగ సభను ఇంద్రవెల్లిలో నిర్వహించారు.
- పోడు వ్యవసాయ భూములకు పట్టాలను గిరిజనులు పొందడానికి, గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించడానికి, గిరిజనులు వారి ఉత్పత్తులను అమ్మే సమయంలో తూకం సరిగ్గా ఉండాలనే డిమాండ్లతో ఈ ఇంద్రవెల్లి సభను నిర్వహించారు.
- మొదట్లో ప్రభుత్వం ఈ సభకు అనుమతించి తదుపరి నిరాకరించి, సభా ప్రాంగణంలో 144 సెక్షన్‌ను విధించింది.
- సభకు వస్తుండగా అడ్డుకున్న పోలీసులు, గోండు రైతులకు మధ్య పిట్టబొంగారం అనే గ్రామం వద్ద ఘర్షణ ప్రారంభమైంది.
- ఇంద్రవెల్లి గిరిజన రైతు కూలీల పోరాటం తర్వాత ఆ ప్రాంతానికి వెళ్లి వివరాలు సేకరించింది ఇండియా టుడే పత్రికా విలేకరి అమర్‌నాథ్ మీనన్.
- ఇంద్రవెల్లిలో మరణించిన వారి జ్ఞాపకార్థం అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య ఒక స్థూపం నిర్మించాడు. 1987లో ఎన్‌టీఆర్ ఈ స్థూపాన్ని తొలగించాడు. 1989లో మర్రి చెన్నారెడ్డి పునర్నిర్మించాడు.


**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్


